# పెత్తందారులకు..పేదలకు యుద్ధం

**: జిల్లా బీజేపీ అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు**




బద్వేలు, మే 6 ( ప్రభాతవార్త): బద్వేలులో జరిగే ఎన్నికలు పెత్తందారులకు...పేదలకు మధ్య జరుగుతున్నాయని ప్రజలు గమనించి మద్ధతు తెలపాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం రక్షణశాఖామంత్రి రాజనాథ్‌సింగ్ బద్వేలు ఎన్నికల పర్యటనకు వస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలులో భూ కబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రతి పేదవాడి భూమి వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారని 7 మండలాలలో ఎక్కడకు వెళ్లినా కబ్జాల పర్వం బయటపడుతుందన్నారు. ముఖ్యమంత్రి పేదల పక్షాన ఉన్నామని చెబుతున్నాప్పటికీ స్థానికంగా వచ్చేసరికి ఇక్కడ అధికారలను అడ్డం పెట్టుకుని వైసీపీనాయకులు కబ్జాలకు గురిచేశారన్నారు. ఒక్క సెంటు కూడా ప్రభుత్వ భూమిని వదలకుండా కబ్జాకు గురిచేశారని ఇలాంటి వారికి ప్రజలు మద్ధతు తెలుపుతారా అని వారు ఎద్దేవా చేశారు. దేశ రక్షణ కోసం నిరంతరం పాటు పడే సైనికుల భూములను కబ్జా చేశారన్నారు. ఇంతటి దయనీయ పరిస్థితి

ఎక్కడా లేదన్నారు. రాజనాథ్‌సింగ్ బద్వేలుకు వస్తున్న నేపథ్యంలో కాశినాయన మండలం జ్యోతిక్షేత్రం నిర్మాణం చేపట్టేలా వారిచేత ఒప్పందం చేయిస్తామన్నారు. ఇన్ని రోజులు జ్యోతిక్షేత్రాన్ని వైసీపీ నాయకులు పట్టించుకోలేదని భక్తుల మనోభావాలు వైసీపీ నాయకులకు అవసరం లేదని మండిపడ్డారు.

# తెదేపా నేతల ముమ్మర ప్రచారం



కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త: నగరంలోని ఎర్రముక్కపల్లె21వ డివిజన్ 72వ బూతులో సోమవారం తెదేపా రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి తదితరులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డిని, అలాగే ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, సీనియర్ నాయకులు పకృద్దీన్, డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు బాబు, బూతు ఇన్‌ఛార్జిలు సుబ్బరాయుడు, కృష్ణ, గణపతి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో సుగవాసి ప్రసాద్‌బాబు

**- అడుగడుగునా మంగళహారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు**



సుండుపల్లె, మే 6, ప్రభాతవార్త:

మండలం పెదినేని గ్రామం బెస్త పల్లెలో రాజంపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ఆయనకు మహిళామణులు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలకు ఓటుతో బుద్ధి చెప్పండి

సంబేపల్లె, మే 6, ప్రభాతవార్త:

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి సోదరి శ్రీలత సోమవారం ఓటర్లఉ కోరారు. శెట్టిపల్లె గ్రామం గాండ్లపల్లి, చిన్నజంగంపల్లి, బండకాడ హరిజనవాడ బిడికి గ్రామాల్లో స్థానిక మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి ఆయన సోదరుడు మల్లు విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ అవినీతి అరాచక పాలనకు ప్రజలు విసిగి ఉన్నారని ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు లాంటి అనుభవశీలి రాష్ట్రాభివృద్ధికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి, నాగార్జునరెడ్డి, బీసీ నాయకుడు కుంచపు రెడ్డయ్య, కోటే రామదాసు, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత తొమ్మిదేళ్లుగా చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు

**- డా.నాగార్జునరెడ్డి**



కడప కార్పొరేషన్, మే 6, ప్రభాతవార్త:

నెలలు నిండకుండానే బరువు తక్కువతో పుట్టిన పిల్లలకు సరైన సమయంలో సక్రమమైన వైద్యం అందిస్తామని చెన్నై చిన్న పిల్లల ఆసుపత్రి ఎండీ డా.ఎం.నాగార్జునరెడ్డి తెలిపారు. కేజీ కంటే తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. ఆ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులై పరిపుష్టిగా ఉన్నారని చెప్పారు. సోమవారం కడప చెన్నై చిన్న పిల్లల ఆసుపత్రి 9వ వార్షికోత్సవ సందర్భంగా చికిత్స పొందిన పిల్లలు వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డా.నాగార్జునరెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ బరువు 650, 700, 800 గ్రాములు నుంచి 1 కేజీ లోపు పుట్టిన 20 మంది పిల్లలకు అత్యాధునిక వైద్య ససేవలు అందించినట్లు వెల్లడించారు. వారంతా మిగిలిన పిల్లలందిరిలానే సాధారణ జీవితం కొనసాగిస్తున్నారన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఎంతో మంది చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఆధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

==========

## చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతథ్యం



ఒంటిమిట్టమే6ప్రబాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడం తద్యమని రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరావెంకట నరసయ్య తెలపారు.సోమవారం మండలంలోని కొండమాచుపల్లిలో మండల టిడిపి ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈసందర్బంగా నరసయ్య మాట్లాడుతూ రాజాంపేటలో టిడిపి గెలుపుఖాయమన్నారు. బారీ మెజారిటీలో సుగవాసి బాల సుబ్రమణ్యం గెలుస్తున్నరన్నారు.రాష్ట్ర ఆభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాద్యమ న్నారు.ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కూటమి ఆభ్యర్దులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోబిజెపి మండల పార్టీ ఆద్యక్షుడు శివరాజు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి బిబ్బిలిరాయుడు,శ్రీహరి , బివి రమణ ,వెంకటసుబ్బయ్య తదితరులుపాల్గోన్నారు.

## దాతల సహకారంతో ప్రతి నెలా మొదటి సోమవారం అన్నదాన కార్యక్రమం



కమలాపురం, మే 6, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి) మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఆసుపత్రి ఇన్‌ఛార్జి డా.తాజుద్దీన్, డా.శిల్పా, పాస్టర్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కొనియాడారు. దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి నెలా మొదటి సోమవారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఊరి సేవాసమితి ఛైర్మన్ శీలం శ్రీనివాసులు, హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ చిలుకూరి సిద్దయ్య, కట్ట చిన్న, హెడ్ సిస్టర్ ఎస్తేర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 తేదీల్లో యువతకు సదస్సు

కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:

జిల్లాలోని యువతకు వివాహ తర్ఫీదు శిక్షణా తరగతులు ఈనెల 10, 1 తేదీల్లో నగర శివార్లలోని రామాంజనేయపురంలో ఉన్న పాస్టరల్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వరప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖులు ఈ వివాహ తర్ఫీదు శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 7013371795 నంబరును సంప్రదించాలన్నారు.

## కూటమి సభ్యులకు ఘన స్వాగతం పలుకుతున్న జనం



ఓబులవారిపల్లె, మే 6, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో బోటుమీదపల్లె, గోవిందంపల్లి, మంగళంపల్లి గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు వరలక్ష్మి దేవికి జన సేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్‌కు ఘన స్వాగతం పలుకుతూ జనం జేజేలు పలికారు. గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గడ్డం ప్రతాప్‌రాజు, గడ్డం చెంగల్ రాజు, రాజశేఖర్ రాజు, జనసేన చిన్న మని జగన్ మంగళంపల్లి, నాయకులు చౌదరీస్ గజేంద్ర నాయుడు, ధర్మతేజ నాయుడు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎస్‌ఈ పదో తరగతి పరీక్షా ఫలితాలలో మేటి హెచ్‌పీఎస్‌కే



కడప ఎడ్యుకేషన్, మే 6, ప్రభాతవార్త:

ఐసీఎస్‌ఈ పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఈ విద్యా సంవత్సరం (2023-24) కూడా ఎప్పటిలాగానే కడప నగరంలోని హైదరాబాదు పబ్లిక్ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుబి మోగించింది. ఉత్తమ యాజమాన్యం, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ బృందం, విద్యార్తుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం కలగలిపి సాధించుకున్న విజయంగా పరిగణించవచ్చు. 64 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా అందులో 57 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులయ్యారు. వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం హైదరాబాదు పబ్లిక్ స్కూలుకు ఆనవాయితీ. వెలువడిన ఫలితాల్లో బేబి సుధీష్ణ 95.8% మార్కులతో ప్రథమ స్థానం, ప్రణతి 94.6% ద్వితీయ స్థానం, టి. వెంకట రాజు 93.4% 3వ స్థానం, దృతి 93%తో 4వ స్థానం 92.8%తో తేజేశ్వర్‌రెడ్డి 5వ స్థానం సాధించారు. వీరందరికి పాఠశాల యాజమాన్యం, ప్రధానాచార్యులు శేఖర్, ఉప ప్రధానాచార్యులు శ్రీనివాసమూర్తి, హెడ్మాస్టర్ రహంతుల్లా, మరియు ఉపాధ్యాయ బృందం శుభాభినందనలు తెలిపారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త:

నగరంలోని నకాష్‌లో వైసీపీ నుంచి టీడీపీలోకి రఫీక్‌ఖాన్, మరియు వంద కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ అలీ, జిలానీ బాషా, జావేద్, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాయచోటి గ్రామీణ, మే 6, ప్రభాతవార్త: సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డులో గల టీటీడీ కల్యాణ మండపం సమీపంలో మృతి చెందినట్లు అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. సదరు వ్యక్తి మృతి చెందిన సుమారు 3 రోజులు అయి ఉంటుందన్నారు. తెల్లగడ్డం, తెల్ల ప్యాంటు, లైట్ గ్రీన్ చొక్కా ధరించి ఉన్నాడన్నారు. ఆచూకీ తెలిసి వారు 9121100559, 9121100560 నంబర్లను సంప్రదించాలన్నారు.

## సైకిల్, కమలం గుర్తుకప మన ఓటు



రామాపురం, మే 6, ప్రభాతవార్త:

మండలంలోని చిట్లూరు పంచాయతీ, ఏకిలపల్లె పాలన్నగారిపల్లె, చిట్లూరు కస్పా, మాలపల్లె, హరిజనవాడ, రాఘవరెడ్డిగారిపల్లె, నారాయణరెడ్డిగారిపల్లె గ్రామాల్లో సోమవారం ఈవీఎం నమూనా చూపుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని అలాగే రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని కమలం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, బసిరెడ్డి లక్ష్మిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, ప్రభాకర్, దేవేందర్‌రెడ్డి, ఓబులేసు, దర్బార్, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి ఏ పార్టీ సహకరిస్తుందో వారికే మా ఓట్లు

**జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు రామక్రిష్ణ**

రామసముద్రం, మే 6 ప్రబాతవార్త:

ఉమ్మడి చిత్తూరుజిల్లా ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.రామక్రిష్ణ సోమవారం మండలంలోని వివిధ గిరిజన గ్రామాఇలైన పెద్దకురప్పల్లె, మట్లవారిపల్లె, తిరుమలరెడ్డిపల్లె, రామసముద్రం, చింపరపల్లె, మూగ ఎర్రపల్లె, సింగంవారిపల్లె, ఎం.గొల్లపల్లె గ్రామాలలో తిరుగుతూ ఎరుకుల కులస్థులను పలకరిస్తూ వారి స్థితిగుతలను అడిగి తెలుసుకోవడం జరిగింది. గిరిజనులు అభివృద్ధికి ఏ పార్టీ సహకరిస్తుందో ఆ పార్టీని ఈ ఎన్నికల్లో అందరనూ కలసి గెలిపించుకొంటామన్నారు. ఈకార్యక్రమంలో సుధాకర్, రామక్రిష్ణ, క్రిష్ణప్ప, ఈశ్వరప్ప, శంకర్, శ్రీనివాసులు, అమరప్ప, శ్రీకాంత్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవాలయంలో చోరీ




ప్రొద్దుటూరు క్రైం, మే 6, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ అమృతనగర్ పెద్దమ్మ దేవాలయంలో హుండీ పగలగొట్టి దుండగలు నగదు చోరీ చేశారు. దేవాలయం బీగాలు తెరచి దేవాలయం లోపల ఉన్న గడ్డపారతో హుండీ పగలగొట్టారు. ఈ దేవాలయంలో చోరీ 2వ సారి జరిగింది. ఏడాదిన్నర కిందట ఇదే ఆలయంలో తాళాలు పగలగొట్టి అమ్మవారి వెండి వస్తువులు చోరీ చేశారు.

## వైసీపీకి గట్టి షాక్



కమలాపురం, మే 6, ప్రభాతవార్త:

పెద్దచెప్పలి సింగిల్ విండో ఛైర్మన్ బొమ్మిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి(చిన్ని) ఆద్వర్యంలో 80 కుటుంబాలు టీడీపీ పారన్లమెంటు అభ్యర్థి భూపేష్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి సమక్షంలో సోమవారం తెదేపాలో చేరారు. పందిళ్లపల్లె మాజీ సర్పంచ్‌లు కంచం రెడ్డి రఘునాథరెడ్డి, బొగ్గేటి ఓబుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు తెదేపాలో చేరారు. నల్లలింగాయపల్లె గ్రామంలో డీలర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

పోరుమామిళ్ల, మే 6 (ప్రభాతవార్త) :



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పరిధిలోని గిరినగర్‌లో నివాసం యుండే కంభంపాటి ఓబుళమ్మ అనే వృద్ధురాలు సోమవారం పెన్షన్ వెళ్లి అక్కడ ఎక్కువసేపు ఎండలో ఉండి ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న బద్వేలు వైసీపీ యువనాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మాజీ సర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు,సాయినారాయణరెడ్డి తదితరులు మృతురాలి ఇంటి వద్దకుచేరుకున్నారు. అనంతరం ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 34వ వార్డు ఇన్‌చార్జి బిజ్జం రమణ సహకారంతో మజ్జిగ వితరణ



బద్వేలు అర్బన్, మే 6 ( ప్రభాతవార్త):
రోజురోజుకు అధికంగా ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని 34 వ వార్డు ఇన్‌చార్జి బిజ్జం రమణ, కౌన్సిలర్‌బిజ్జం రాజేశ్వరి, కుమారుడు వెంకటసునీల్ జన్మదినోత్సవం పురస్కరించుకుని సోమవారం మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద పలువురుపాదచారులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, ఆవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు, గుప్తాఫౌండేషన్ వ్యవస్థాపక, అధ్యక్షులు కొలపర్తి హేమంత్ గుప్తా, శౌరం గణేష్‌తో పాటు పలువురి చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొణిజేటి సుబ్బారావు, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సామాజిక సేవలో బిజ్జం రమణ ముందుంటారని, వేసవికాలంలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు.

## మాజీ సర్పంచ్‌తోపాటు 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



బద్వేలు , మే 6 ( ప్రభాతవార్త):
బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం మాడపూరు పంచాయతీ పరిధిలోని మాజీ సర్పంచ్ మద్దికపరంధామ రెడ్డితోపాటు 50 కుటుంబాలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితేష్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి.వీరిని యువనేత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు తాము ఆకర్షితులపై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

## రాష్ట్రంలో మార్పును కోరుకుంటున్న ప్రజలు

**- ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు సుబ్బరాయన్, పెద్దనగౌడ్**




పులివెందుల, మే 6, ప్రభాతవార్త ః
రాష్ట్రంలో ప్రజలు జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడి మార్పు కావాలని కోరుకుంటున్నారని ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను వైకాపా ప్రభుత్వంలో కాలరాశారని, రాష్ట్రంలో ప్రజలు మనుగడ సాధించాలంటే జగనన్నను ఇంటికి పంపించాల్సిందేనని రాష్ట్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్, కార్యదర్శి పెద్దనగౌడ్‌లు అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ప్రతి నెలా 1వ తేదీన పెన్షనుడబ్బులు పెన్షనర్ల ఖాతాల్లో జమ అయ్యేవన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో 6వ తేదీ వచ్చినా కూడా జమ కాకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ కూడా చెల్లించకపోగా మీ ఓట్లు కూడా అవసరం లేనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉద్యోగులు కూడా రాష్ట్రంలో ఒక భాగమే అన్న విషయాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తిస్తే మంచిదన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలు 70%పైగా చంద్రబాబునాయుడు పూర్తిచేస్తే వాటిని జగన్ నిర్వీర్యం చేశారన్నారు. ఏ ఉద్యోగ సంఘాలు కూడా తమ యొక్క న్యాయమైన హక్కుల గురించి పోరాడేందుకు లేకుండా యూనియన్లను, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నిర్వీర్యం చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలో నిరుద్యోగులు పెరిగారు తప్ప ఉద్యోగాలు ఇచ్చింది లేదన్నారు. పక్క రాష్ట్రాలకు తరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో అరాచకాలు పోరిగిపోయాయని, రాష్ట్రం గంజాయి ప్రదేశ్‌గా మారిందన్నారు. రైతులు, ఉద్యోగులు బాగుపడాలన్నా చంద్రబాబు అధికారంలోకి రావాలని, అప్పుడే మన ఆశయాలు నెరవేరుతాయని, మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశం అంతా పులివెందుల వైపు చూస్తున్నారని, కావున పులివెందుల నుండే ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి మార్పునకు శ్రీకారం చుట్టాలన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా దందాలు పెరిగాయని, ఇసుక, మద్యం, మాఫియా, ప్రభుత్వ స్థలాలు కబ్జాలతో రాష్ట్రాన్ని దోపిడీకి గురి చేశారన్నారు. మనదేశ ప్రజలు చాలా విజ్ఞులని, ఇందిరాగాంధీ లాంటి మహీనేతనే ఓడించారని, కావున పులివెందుల ప్రజలందరు అలాగే రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ముందుచూపు ఉన్న వ్యక్తికి, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడే పార్టీకి, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మా ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ శ్రీకాకుళం నుండి ప్రతి జిల్లాకు వెళ్లి మా వంతు సహాయంగా కూటమి అభ్యర్థులకు ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు పులివెందులకు వచ్చినట్లు తెలిపారు. కూటమిఅభ్యర్థి బీటెక్ రవికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో ఒక్కొక్కరిపైన రూ.4లక్షల వరకు రుణం ఉందని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ప్రజలను మనుగడ ఉండదని, ఖచ్చితంగా ఈ రాష్ట్రం నుండి పక్క రాష్ట్రాలకు తరలివెళ్లాల్సి వస్తుందన్నారు. కావున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీటెక్ రవికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పెన్షనర్ల పార్టీ తరపున బీటెక్ రవి సతీమణి లతారెడ్డికి తమ మద్దతు తెలుపుతున్నట్లు పోస్టర్లను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల పార్టీ స్టేట్ సెక్రెటరీ జనరల్ పిఎస్ఎన్ మూర్తి, స్టేట్ కోశాధికారి నాగభూషణ్, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా జనరల్ సెక్రెటరీ సుబాన్‌బాష, జిల్లా గౌరవాధ్యక్షులు నారాయణ, జిల్లా కోశాధికారి శంకరయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకట సుబ్బయ్య, నాగయ్యలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో 70 కుటుంబాలు వైసిపిలో చేరిక,



మైదకూరు మే 6,ప్రభాతవార్త :
ఖాజీపేట మండలం చముళ్లపల్లె గ్రామానికి చెందిన 70కుటుంబాలు సోమవారం మైదుకూరు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్మే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో వైసిపి నేత,కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మెన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో రెడ్డి.బయపురెడ్డి,రెడ్యం నారాయణరెడ్డి,రెడ్డి జోగిరెడ్డి,ఉదయగిరి ఎద్దులయ్య,బేతంచర్ల సుభాన్ బాషా,గోటూరు సుబ్బరాయుడు,ములపాకు సుబ్బయ్య,ములపాకు నారాయణ తదితరులు కలిసి 70కుటుంబాలు టిడిపిని వదిలి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలో చేరారు.వీరికి శెట్టిపల్లె రఘురామిరెడ్డి కండువ కప్పి పార్టీలోకి ఆవ్వానించారు.అనంతరం రెడ్యం నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు.
కులం,మతం,వర్గం పట్టింపు లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఎకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి ముఖ్యమంత్రి ఈరాష్ట్రానికి అవసరం కాబట్టి ఆయన గేలవాలంటే ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి,వైయస్.అవినాష్‌రెడ్డిల ప్యాను గుర్తుకు ఒటు వేసి గేలిపించాలనే ఉద్యేశ్యంతో ఈ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చెమళ్లపల్లె సర్పంచ్ ములపాకు బుజ్జి,మాజీ సర్పంచ్ వేమిరెడ్డి గురివిరెడ్డి,ఆర్బికే వైస్ చైర్మెన్ పోతుగంటి దస్తగిరి,వైసిపి నేతలు వెల్దుర్తి శివారెడ్డి,రెడ్యం శివారెడ్డి,గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలేట్ ఒటింగ్

మైదుకూరు మే 6,ప్రభాతవార్త :
మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలేట్ పోలింగు రెండవ రోజు ప్రశాంతంగా సాగింది.స్థానిక జడ్పీ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫేసిలిటేషన్ సెంటర్‌లో కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పోస్టల్ బ్యాలేట్ ఒటింగు నిర్వహించారు.రెండవరోజు హోమ్ ఒటింగుతో కలిపి 829 ఒట్లు వేయవలసి ఉండగా అందులో సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 711ఒట్లు పోలైనట్లు మైదుకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తెలిపారు.5,6తేదిలలో ఒటు వేయని వారు ఎవరైన మిగిలి ఉంటే 7 మరియు 8తేదీలలో పోస్లల్ బ్యాలేట్ ద్వారా తమ ఒటును మైదుకూరు మునిసిపల్ కార్యాలయంనందు వినియోగించుకోను అవకాశం కల్పించడమైనదని రిటర్నింగ్ అధికారి తెలియచేశారు.

## రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ 88.78శాతం



పులివెందుల, మే 6, ప్రభాతవార్త ః
పులివెందుల నియోజకవర్గ కేంద్రంలో సోమవారం రెండోరోజు జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం రెండో రోజు 544 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా 483ఓట్లు పోలై మొత్తం 88.78శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పులివెందుల పట్టణంలోని అహోబిళాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలీసు, ఆర్టీసీ, సచివాలయ ఉద్యోగులు మండు వేసవిలోను ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రత నిర్వహించారు. అయితే కొంతమంది పోలీసులు ఓట్ల జాబితాలో లేకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేయగా ఫామ్ 12 దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలని సూచించారు. పులివెందుల డివిజన్ డీఎస్పీ వినోద్‌కుమార్ తన ఓటు హక్కును అహోబిళాపురం పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై అరుణ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది భద్రత చర్యలు తీసుకున్నారు.

## జగనన్న కోసం సిద్ధం కిట్లు పంపిణీ

# ప్రారంభించిన వైఎస్ మనోహర్‌రెడ్డి




పులివెందుల, మే 6, ప్రభాతవార్త ః ఇంటింటికీ నవరత్నాలు మేనిఫెస్టో కలిగిన కిట్‌లను పట్టణంలోని నాల్గో వార్డు పరిధిలోని బూత్ కమిటి సభ్యులకు, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అందించారు. ప్రతి ఇంటి నుండి ఒక స్టార్ క్యాంపెయినర్ ప్రచారం జగన్ కోసం సిద్ధం కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో కిట్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ పార్నపల్లె కిషోర్, బూత్ కమిటి పార్నపల్లె కిరణ్, హరిప్రసాద్, ప్రవాంత్, విష్ణు, భారత్, చాంద్‌బాషా, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్

**- సంక్షోభంలో సంక్షేమం.. ఇదీ జగన్ పాలన - డాక్టర్ ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె, మే 6, ప్రభాతవార్త ః జగన్ పాలనలో రాష్ట్రంలో అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్ అన్నట్లు, సంక్షోభంలో సంక్షేమం అని మూడు ముక్కల్లో చెప్పవచ్చని కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం 8.50లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్ చేసిందన్నారు. రూ.375కోట్ల అప్పు కోసం రాజధానిని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు తాకట్టు పెట్టిందన్నారు. పొరపాటున జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే హోల్‌సేల్‌గా రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని తులసిరెడ్డి అన్నారు. వ్యవసాయ, సాగునీటి రంగాలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతు వ్యవసాయం గిట్టుబాటు కాక అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందమైందన్నారు. ఇచ్చింది గోరంత పుచ్చుకుంది కొండంత అన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో నకిలీ కాంగ్రెస్ అయిన జగన్ పార్టీని ఓడించి కామధేనువు లాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం.. ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిద్దాం పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి



పీలేరు, మే 06 ప్రభాతవార్తః
ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం... ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించుకుందామని పీలేరు, కేవి.పల్లె, మండలాల ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, అన్నారు. సోమవారం బాలంవారిపల్లె పరిధిలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలంవారిపల్లె తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో
సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసి అభివద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల
రామచంద్రారెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నారేవెంకటరమణారెడ్డి, సర్పంచి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యులు, జిల్లా, మండల స్థాయి నాయకులు మహిళలు,
కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు భాగస్వామ్యం కావాలి



పులివెందుల రూరల్, మే 6, ప్రభాతవార్త ః
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుకు రావాలని పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎస్పీ వినోద్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్1 యూనిట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో సేవలందించినవారికి గౌరవభృతితో పాటు భోజనం, వసతి కల్పించడం జరుగుతుందన్నారు. సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర్, పీవో యు.శ్రీనిత, డాక్టర్ సి.బాలనారాయణ, డాక్టర్ సుగుణ, డాక్టర్ కె.విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.



## బేరీపల్లెలో 20 కుటుంబాలు వైసీపీని వీడి తెదేపాలో చేరిక

సుండుపల్లె, మే 6, ప్రభాతవార్త: మండలంలోని పెదినేనికాల్వ గ్రామం బేరిపల్లెలో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాజంపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు సమక్షంలో వైసీపీని వీడి తెదేపాలో రూపేష్, బాబు మరియు 20 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

**Name and address of candidate: ANKIREDDY SURESH KUMAR REDDY,** S/o Chinna Pulla Reddy, aged about 45 years. D/No. 3-42, Sydapuram, Thonduru Mandal, YSR Kadapa District – 516390.

**Name of political party:** ALL INDIA FORWARD BLOC PARTY

**Name of Election : 21 KADAPA PARLIAMENTARY CONSTITUENCY GENERAL ELECTIONS 2024** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and date | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | **Asst.Sessions JudgeCourt, Kadapa, AP.** | **S.C.No. 38 of 2023 in Crime No.16 of 2012 of Lingala PS.** | **For framing Charges** | **U/Sec 9(1) APG Act penalty for gaming or setting birds or animals to fight in public or place,U/Sec 147 of IPC : Rioting armed, with deadly weapon.U/sec 353 of IPC : Assault or criminal force to deter public servant from discharge of his duty.U/Sec 186 of IPC : Threat of injury to public servant.U/Sec 189 of IPC : Threat of injury to public servant.U/sec 225 of IPC : Resistance or obstruction to lawful apprehension of another person.U/Sec 307 of IPC : Attempt to Murder.U/Sec 332 of IPC Punishment of Voluntarily causing hurt.U/Sec 506 of IPC Punishment for criminal intimidationU/Sec 177 of IPC : Furnishing false information.U/Sec 416 of IPC : Cheating by personation.U/Sec 420 of IPC Cheating and dishonestly inducing delivery of possession.U/Sec 149 of IPC : Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.U/Sec 7(1) of Criminal law amendment act 1932 : molesting a person to prejudice of employment or business.** |

**(B) Details about cases of conviction for criminal offences : NO**

| S.No. | Name of the Court and dates of orders | Description of offence & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | NIL | NIL | NIL |

House of people 21 Kadapa Parliamentary constituency

## సిద్ధం పాటల సీడీని ఆవిష్కరించిన వైఎస్ భారతి

పులివెందుల, మే 6, (ప్రభాతవార్త ః



ఈనెల 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో రూపొందించిన సిద్ధం పాటల సీడీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి ఆవిష్కరించారు. పులివెందులలోని వైఎస్ ఆర్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీడీని ఆవిష్కరించిన అనంతరం సీడీ నిర్మాణ బాధ్యత వహించిన ట్రస్టు వ్యవస్థాపకులు, ఎ న్‌ఆర్‌ఐ సూర్యనారాయణ(జపాన్)ను, పాటల రూపకర్త సూర్య ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ జనహృదయాల్లో చొచ్చుకొనిపోయే శక్తి పాటకు ఉందని, జనం బాగుకోసం నిరంతరం పరితపించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, అందుకే ఆయన చేస్తున్న సంక్షేమ యజ్ఞాన్ని పాటల రూపంలో గ్రామస్థాయికి తీసుకువెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామన్నారు. సోషియల్ మీడియా ద్వారా కోట్లాది అభిమానులకు, ఈ పాటలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ఎన్నికలలో జగన్‌ను గెలిపించడానికి జనమే సిద్ధంగా ఉన్న పరిస్థితికి ఈ గేయాలు అద్దం పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీ రూప కల్పనకు సహకరించిన బుదాటి రామతులసి, డాక్టర్ వత్తలూరి ఉష, నల్లపురెడ్డిపల్లె సుదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభకు ఎమ్మార్పీయస్ శ్రేణులు తరలిరండి

పీలేరు, మే 06 ప్రభాతవార్తః



ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభకు ఎమ్మార్పీయస్ ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులుహాజరై జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా జననేతఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే కూటమి గెలుపు కొరకు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహిస్తున్నాము.

## రాచమల్లు హామీల అమలు, అవినీతి ఆరోపణలపై చార్జీషీట్ దాఖలు చేసిన టీడీపీ



ప్రొద్దుటూరు, మే 06, ప్రభాతవార్త:

2019 ఎన్నికల సమయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల హామీల అమలు, అవినీతి ఆరోపణలపై టీడీపీ చార్జీషీటు దాఖలు చేసింది. సోమవారం స్థానికటీడీపీ కార్యాలయంలో టిడిపి నాయకులు రాచమల్లుపై చార్జ్ షీటు విడుదల చేసింది. ఈ సంధర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వ్యాపారాలకు నెవలైన ప్రొద్దుటూరును వైసీసీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మార్చారని విమర్శించారు. 2019లో సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి గెలిచి, తాను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అయితే చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తానని చెప్పి, ప్రస్తుతం ఈ ప్రభుత్వస్థలంలో స్థలాలు ప్రజలకు విక్రయిస్తున్నారని, టిడిపి హయాంలో అక్కడ నిర్మించిన టిడ్కో ఇళ్లను కూల్చి ప్రజాధనం దుర్వినియోగం చేశారని, మెడికల్ కాలేజీని ప్రొద్దుటూరుకు తెప్పిస్తామని చెప్పి పులివెందులకు తరలిపోతున్నపట్టించుకోలేదని విమర్శించారు. చివరకు పోలీస్‌స్టేషన్లను కూడ వారికే అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధిని విస్మరించారని, మార్కెట్‌ను గతంలో వరదరాజుల రెడ్డి తరలించి, అభివృద్ధి

చేస్తామంటే వ్యతిరేకించిన ఆయన ప్రస్తుతం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌ను తరలించి, అక్కడ వ్యాపారస్థులకు అక్రమంగా పలువురికి విక్రయించారని విమర్శించారు. ప్రొద్దుటూరులో అంతరించి పోయిన హత్యా రాజకీయాలకుతెర లేపారని విమర్శించారు. కావున ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా చదిపిరాళ్ల భూపేష్ రెడ్డినిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ముక్తియార్, మాజీ పట్టణాధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధినల్లబోతుల నాగరాజు, ఘంటసాల వెంకటేశ్వర్లు, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, కౌన్సిలర్లు కాకుమాని ఆనంద్, తలారి పుల్లయ్య, నాయకులు

కామిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వారిని సత్కరించిన ఎన్జీవోలు

ప్రొద్దుటూరు అర్బన్, మే 06, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు డిస్ట్రిక్ హాస్పిటల్‌లో ఎన్జీఓ అధ్యక్షుడు కేజె రఘురామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో 2024 ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్‌లిఫ్టింగ్ పోటీల నందు ప్రొద్దుటూరు డిస్ట్రిక్ హాస్పిటల్ నర్సింగ్ ఆఫీసర్స్‌గా పనిచేయుచున్న బి.మానస 52కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్ పోటీలో గోల్డ్ మెడల్ మరియు 55కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగం పోటీలో మరొక గోల్డ్ మెడల్ సపాధించిన ఒక స్టాఫ్ నర్సును ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి మాట్లాడుతూ బిజీగా ఉద్యోగం చేస్తూ ఇంత గొప్ప గోల్డ్ మెడల్ సాధించడం అంటే సామాన్య విశయం కాదని,తన ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయిన వారి తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం మరియు వారికి మన మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్, నర్సింగ్ సూపరిండెంట్ రాణమ్మ ఇచ్చిన ప్రోత్సాహం కూడ గొప్పదని చెప్పారు. మరొకనర్సింగ్ ఆఫీసర్ సూర్యఫతిమ 4వ ప్లేస్‌లో నిలవడం మన ప్రొద్దుటూరుకు గర్వకారణం అని చెప్పారు. వారు ఇరువురు జాతీయ స్థాయిలో ఇంత గొప్పగా రానించడం మన ఉభయ రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి కావడం గొప్పగా ఉందనికొనిఆడారు. తదుపరి గౌరవ అతిథి డిస్ట్రిక్ హాస్పిటల్‌సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ మానస సాధించిన మెడల్స్ చాలా గొప్ప విశయం అని అది మా డిస్ట్రిక్ హాస్పిటల్‌కు మంచి పేరు తెచ్చిపెట్టిందని కొనిఆడారు. నర్సింగ్ సూపరిండెంట్ రానెమ్మ మాట్లాడుతూమానస సాధించిన విజయం చాలా గొప్పదని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలుకా కార్యదర్శి రామసుబ్బయ్య, కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో మానసకు సన్మానించారు. ఈ కార్యక్రమంలోకోశాధికారి ప్రమీళ, వైస్ ప్రెసిడెంట్స్ సంధ్యా, జయంతికుమారి, పిపి యూనిట్ థియోటర్ అసిస్టెంట్ పాపిరెడ్డి, హాస్పిటల్ నర్సింగ్ ఆఫీసర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రంఅభివృద్ధిచెందాలంటేఎన్డీఏకూటమినిగెలిపించండి మైనార్టీల రిజర్వేషన్‌లపై అపోహాలొద్దు. మాజిముఖ్యమంత్రి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి

పెద్దమండ్యం మే 6 ప్రభాతవార్త



వైసీపిఅవినీత రాక్షసపాలనను అంతమెందించాలంటే ఎన్డీఏకూటమిని గెలిపించాలని రాజంపేట బిజెపిఅభ్యర్థి మాజిముఖ్యమంత్రి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోవెలిగల్లు. సిద్ధవరం , కలిచెర్ల, రోడ్డుషోలలో పాల్గొని పెద్దమండ్యంలో బహిర ంగసమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశానికి వ ు ఖ్య అ తి ద: ు ల ు గా చల్లపనరసి ంహారెడ్డి, సీనీనటులు సాయికుమార్‌లు పాల్గొన్నారు. ఈస ందర్భంగావ ారుమాట్లాడుతూముస్లీంరిజర్వేషన్‌లపైవైసీపిచేస్తున్నదుష్ప్రచారాన్నినమ్మవద్దని రిజర్వేషన్లు కొనసాగిస్తామని తెలిపారు. సాయికుమార్‌మాట్లాడుతూనీతికి, నిజాయితీకి, ధర్మానికి మోడి, అమితాషా, నడ్డా, మూడుసింహాలైతే కనిపించని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అరాచకపాలనను అంతమెందించాలంటే టిడిపి, బిజేపిని గెలించాలన్నారు. కూటమిఅభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ పుంగనూరువద్దు తంబళ్ళపల్లెముద్దుఅని నియోజకవర్గం అభివృద్ధికి పరిశ్రమలు, రైతులకు సాగునీరుఅందిస్తామని, యువతకు ఉపాదికల్పిస్తామని నన్నుఆదరించాలని కోరారు. పర్వీన్‌తాజ్ మాట్లాడుతూ వైసీపిపాలనలో మహిళలకు రక్షణలేదని వీధిలైట్లు పడడంలేదని అడిగినందుకు వైసీపిగూండాలు గర్భిణిఅనిచూడకుంటాకాల్లతోతన్ని, కొట్టిహి ంసించారన్నారు. జనసేనసా యినాద్, బిసిసెల్ అద్యక్ష్యుడు సురేంద్ర బిజేపినాయకులు చల్లపల్లెనరసింహారెడ్డిమాట్లాడుతూ ప్రశ్నిస్తేకేసులు, ఎదురిస్తే కొడతారు, అడ్డుపడితే చంపుతారు ఇలాంటిపాలకులు మనకుఅవసరమా అనిప్రశ్నించారు. కూటమినిగెలిపించిఅభివృద్ధివైపునడవాలన్నారు. మండలఅద్యక్ష్యుడజిట్టారమణ వ విందుఏర్పాటుచేసి 50కుంటుబాలతో టిడిపిఅభ్యర్థికిపరిచయాలు చేయిం చారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులుమనోహర్ నాయక్, హాషీంసా హెబ్, గంగాదం ,మయూ, చిన్న రెడ్డిబాషా, శ్రీనివాసుల ుడాక్టర్‌రమేష్ రామక్రిష్ణారెడ్డి, మైనార్టీఅద్యక్ష్యులుమస్తాన్‌కార్యకర్తలు, నాయనాయకులు పాల్గొన్నారు.

## రాజంపేట లో కలెక్టర్ పరిశీలన

### జిల్లాలో 83.79 శాతం పోలింగ్



రాజంపేట అర్బన్ , మే6 ప్రభాతవార్త

పోస్టల్ బ్యాలెట్ ల పోలింగ్ ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్‌అభిశక్త్ కిషోర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లతో మాట్లాడారు. ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళి గురించి రిటర్నింగ్ అధికారి మోహన్ రావు తో మాట్లాడారు. ఎన్నికల విధులను సక్రమంగా పాటించాలని ఆదేశించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. లేదంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రానికి వైసీపీ, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

## మెగా రక్తదాన శిబిరం

కడప మే 06, ప్రభాతవార్త:



కందుల విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారి పుట్టినరోజు సందర్భంగా కడప నగరంలోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని కే.ఎస్.ఆర్.ఎం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 55 మంది కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తిబీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి నాగేశ్వర ప్రసాద్‌బీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్‌బీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ సీనియర్ ఆఫీసర్ ఆర్ నాగరాజుబీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వంశీ నాయక్‌బీ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్

శ్రీ జే సురేష్ బాబునుబీ విద్యార్థిని,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లాలో విజయవంతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేస్తున్నాం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్

రాయచోటి మే 6:



జిల్లాలో విజయవంతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేస్తున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందు 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివిధ అంశాలలో తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా నందలి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు బ్యాలెట్ యూనిట్లను వాడాల్సిన అవసరం వచ్చింది. అదనంగా కావాల్సిన బ్యాలెట్ యూనిట్లను బెల్ కంపెనీ ద్వారా తెచ్చుకోవడం జరిగింది. బ్యాలెట్ యూనిట్ లను రెండు దఫాలుగా రాండమైజేషన్ చేసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించి కమిషనింగ్ చేసుకున్నాం. జిల్లాలోని ఒక పార్లమెంటు మరియు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంల కమీషనింగ్ దాదాపు పూర్తి కావచ్చింది. బ్యాలెట్ పేపర్ కూడా బ్యాలెట్ యూనిట్లలో కమీషనింగ్ యాక్టివిటీ పూర్తి చేశాం. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో జాగ్రత్తగా వాటిని భద్రపరిచాము. పోలింగ్ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ రోజున స్ట్రాంగ్ రూములను తెరిచి ఈవీఎంలను ఉపయోగించడం జరుగుతుంది. జిల్లాలో అన్ని రకాల పోస్టల్ బ్యాలెట్ ను పూర్తి చేసుకున్నాం. ఈ టి పి బి ఎస్ ద్వారా 1683 సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేశారు. వాళ్ళు పోస్ట్ ద్వారా సంబంధిత ఆరు వాళ్లకు పంపుతారు. హెూమ్ ఓటింగ్ ద్వారా 580 మందికి ఓటు హక్కు కల్పించాం.

## పాస్టర్ మహేష్‌చే ప్రార్థనలు చేయించుకున్న డిప్యూటీ సీఎం



కడప వైద్యవిభాగం, మే 6, ప్రభాతవార్త: నగరంలోని 48వ డివిజన్ కృపా కాలనీ నందు సోమవారం పాస్టర్ మహేష్ నివాసానికి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, డివిజన్ ఇన్‌ఛార్జి బంగారు నాగయ్య యాదవ్ చేరుకోగా స్థానిక న్యూ నేటీవ్ కృపా మినిస్ట్రీట్ అధ్యక్షులు పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మలు సంఘ విశ్వాసులతో కలిసి తన నివాసంలో డిప్యూటీ సీఎంను ఘనంగా శాలువాతో సత్కరించి బైబిల్ గ్రంథాన్ని బహూకరించి వారికి విజయం కోసం వారి క్షేమాభివృద్ధికి ప్రజలకు మంచి పాలన అందించాలని ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మరియు డివిజన్ ఇన్‌ఛార్జి బంగారు నాగయ్య యాదవ్, స్థానిక నాయకులు శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి, కృష్ణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం - మండిపల్లి, సుగవాసి



రాయచోటి గ్రామీణ, మే 6, ప్రభాతవార్త:

మండలంలోని బోయపల్లెలో ఎన్నికల బహిరంగ సమావేశంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, రాయచోటి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసే సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌ను, రాజంపేట ఎన్డీఏ కూటమి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో అందరూ ఓటు వేయాలి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్,

మైదుకూరు రూరల్, మే 06, ప్రభాతవార్త:



మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మైదుకూరు అర్బన్ పి.ఎస్.సి.ఐ.మస్తాన్ ఆధ్వర్యంలో పోలీస్ సి.ఆర్.పి.ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలైన జి.వి సత్రం, జాండ్లవరం, ఎన్.ఎర్రబల్లి, నంద్యాలంపేట, చెన్నయ్య గారి పల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసులు ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## నీటి సమస్య పరిష్కరించండి..మహాప్రభో..!



పోరుమామిళ్ల, మే 6 (ప్రభాతవార్త) :

కాశినాయన మండలం అమగంపల్లె దళితవాడలో 2 నెలలుగా నీటి సమస్య నెలకొంది. దీనిపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తే బోరు బండి పంపుతామని కొన్నిరోజులు, స్థలం కావాలని మరికొన్ని రోజులు చెప్పి చివరకు చేతులెత్తేశారు. దళితవాడకు వచ్చే నీళ్లపలు కారణాలతో రావడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. అగ్రకులాల వారి బోర్ల వద్దకు వెళితే హేళనగా మాట్లాడుతూ నీళ్ల పట్టుకోనివ్వడం లేదని పేర్కొంటున్నారు. ఎండలు అధికంగా ఉండడంత నీళ్లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సచివాలయం ఎదుట బిందెలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల ఇవ్వాలని కోరుతున్నారు.

## దస్తగిరి పేటలో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రొద్దుటూరు అర్బన్, మే 06, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి టిడిపిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. సోమవారం ఆయనమున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు దస్తగిరి పేట నడింపల్లె ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరమని తెలిపారు. బిజెపి కేంద్రంలోఅధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చని సూచించారు. కావున ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులనుగెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, నాయకులు జయలింగారెడ్డి, స్థానిక నాయకులు కౌన్సిలర్

మునీర్, షేక్ హుస్సేన్, గోరా, షాషావల్లి, హమీద్, బషీర్, యాసిన్, విమల్, ఖలీల్ పాల్గొన్నారు.



## బద్వేలులో ఎన్ఎస్‌జీ బృందం తనిఖీలు

### : రాజనాథ్ సింగ్ రాకకోసం అధికారుల ముమ్మర యత్నాలు



బద్వేలు, మే 6 ( ప్రభాతవార్త):

కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజనాథ్‌సింగ్ బద్వేలు ఎన్నికల ప్రచారానికి వస్తున్న సందర్భంగా ఎన్ఎస్‌జీ అధికారుల బృందం ముమ్మరంగా అధికారులు తనిఖీలు చేపట్టారు. మొదటగా రాజనాథ్‌సింగ్ ఎస్‌బీవీఆర్ కళాశాలలో హెలిప్యాడ్ దిగుతున్న నేపథ్యంలో ఎన్ఎస్‌జీ బృందం పరిశీలించగా సిద్దవటం రోడ్డులోని ఆర్టీసీ క్రాస్ వద్ద జరిగే సమావేశాన్ని పరిశీలించారు. ఎన్ఎస్‌జీ అధికారుల బృందంతో పాటుపోలీసులు , రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్ , బహిరంగ సభమధ్యలో కాన్వాయ్ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. రక్షణశాఖామంత్రి మొదటిసారి ఎన్నికల ప్రచారానికి బద్వేలుకు వస్తున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్ఎస్‌జీ బృందం ముమ్మర ఏర్పాట్లు చేసి తనిఖీలు చేపట్టారు. 4 గంటలకు బద్వేలుకు వచ్చిన అనంతరం బహిరంగ సభ పూర్తి అయిన తర్వాత వెనుతిరిగి వెళ్లేంతవరకు జరిగే ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా పోలీసులతో ఎన్ఎస్‌జీ బృందంచర్చించారు. ఎక్కడెక్కడ పోలీసులు నిఘా ఉంచాలి అని పార్టీ నాయకులతో సమీక్ష జరిపారు.

## న్యాయం వైపు నిలబడిన వారిని గెలిపించండి ఏపీసీసీ చైర్మెన్ షర్మిల

ప్రొద్దుటూరు అర్బన్, మే 06, ప్రభాతవార్త: రాష్ట్ర విభజన జరిగిన 10సంవత్సరాలలో టిడిపి, వైసీపీ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాయని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. సోమవారం ఆమె ప్రొద్దుటూరుపట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి, వైసీపీ, బిజెపికి తొత్తులని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వప్రయోజనాలకోసం మోడి దగ్గర మోకరిల్లారని దుయ్యబట్టారు. మోడి ప్రశ్నించలేక పోవడంతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సరిగి 10సంవత్సరాలు అవుతున్నరాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిందన్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానని, అమరావతికి భ్రమరావతి చేశారన్నారు. జగన్ 3 రాజధానులని ఒకటి కూడ కట్టలేదని అన్నారు. పక్క రాష్ట్రాలకు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు ఎంటే ఏపీకి ఏమి ఉందని ప్రశ్నించారు. ఇలాంటి వారికి ఓట్లు ఎందుకు వేయాలన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి నిందితుడని సీబీఐ పేర్కొంటే సీఎం హోదాలో జగన్ కాపాడుతన్నారని విమర్శించారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత 5సంవత్సరాలుగా న్యాయం ఓసం ఎక్కని గడప లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు న్యాయం, ధర్మం మరోవైపు అధికారం, హంతకులు ఉన్నారని ప్రజలు ఎమ్మెల్యే అసాంఘీక కార్యక్రమాల ద్వారా అక్రమార్జన చేశారని, హత్యలు కూడ బాగా చేస్తారని విమర్శించారు. వైసీసీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఓటుకు ఎంత అందించిన తీసుకొని మంచి వారికే ఓట్లు వేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నజీర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇర్ఫాన్ బాషా,



## పీలేరులో 92 శాతం పోలింగ్

పీలేరు, మే 06 ప్రభాతవార్తః 163 పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండు రోజులకు మొత్తం 2507 మందికి గాను మొదటిరోజు 1702 మంది రెండవ రోజు సోమవారం 602 మంది ఓట్లు వేసి రెండు రోజులు కలిపి 2304 ఓట్లు పోలింగ్ చేసి 91.90 శాతం ఓట్లు నమోదైనట్లు రిటర్నింగ్ అదికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం నుంచి ఎన్నికల విధులకు 2507 మంది ఉద్యోగ సిబ్బంది హాజరుకానున్నారు.

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాలుచేసినట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

## గుండె పోటుతో ఉపాధి కూలి మృతి

దువ్వూరు, మే 06, ప్రభాతవార్త: మండలంలోని బీమునిపాడుకు చెందిన ఉపాధి కూలి చెంతోటి కుమారి(59) గ్రామంలో ఉపాధి కూలిపని వంక పూడిక పనిచేస్తుండగా అస్వస్థతకు గురై సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. మృతి చెందిన చెంతోటి కుమారి కుటుంబసభ్యులను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఏపీఓ వసంతకుమార్, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ పరామర్శించారు. అనంతరం ఎంపీడీఓ మరియు పథక సంచాలకులుజిల్లా నీటి యాజమాన్య సంస్థ కడప వారికి సమాచారం అందించారు.